కాళిదాస

అభిజ్ఞాన శాకుంతలమ్

శ్రీరాఘవేంద్ర

తెలుగు వ్యాఖ్యానం

బేతవోలు రామబ్రహ్మం

ABIJNANA SAKUNTALAM

Bethavolu Rama Brahmam

అభిజ్ఞాన శాకుంతలమ్

బేతవోలు రామబ్రహ్మం

© రచయితవి

ముద్రణ : **ఆగష్టు 2020**

మూల్యం : **రూ. 288**/-

ISBN : 978-93-86040-95-4

ప్రచురణ :

ఎస్. ఆర్. పబ్లికేషన్స్
డి. ఆర్. ఆర్. వీధి,
ఇన్నర్ రింగ్ రోడ్, (అంబాపురం),
విజయవాడ రూరల్ 520 012.
ఆంధ్రప్రదేశ్, ఇండియా.
Ph : 0866 2436959, 2438959
Cell : 94948 75959, 94938 75959,
94928 75959

బ్రాంచి :
1-8-104,
అంబేద్కర్ కాలేజీ రోడ్,
చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 020.
తెలంగాణా, ఇండియా.
Cell : 90324 28516

For e-books :

Purchase online @ www.srpublications.in
info@srpublications.in

Kinige
https://kinige.com/
మరియు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాలోని అన్ని బుక్ షాపులు

విషయసూచిక

ఒకడే కాళిదాసు – ఒకటే శాకుంతలం (పీఠిక)	iv
కథాసంగ్రహం	vii
సింహావలోకనం	xxiv
ఈ నాటకంలో వచ్చే పాత్రలు	xxvii

★★★

ప్రథమోఽంకః	1-51
ద్వితీయోఽంకః	52-89
తృతీయోఽంకః	90-126
చతుర్థోఽంకః	127-176
పంచమోఽంకః	177-222
షష్ఠోఽంకః	223-290
సప్తమోఽంకః	291-340
శ్లోక సంఖ్యానుక్రమణికా	341-348

ప్రథమోఽంకః

యా సృష్టిః స్రష్టురాద్యా వహతి విధిహుతం యా హవిర్యా చ హోత్రీ
యే ద్వే కాలం విధత్తః శ్రుతివిషయగుణా యా స్థితా వ్యాప్య విశ్వమ్
యామాహుస్సర్వభూతప్రకృతి రితి యయా ప్రాణినః ప్రాణవంతః
ప్రత్యక్షాభిః ప్రపన్నస్తనుభి రవతు వ స్తాభిరష్టాభిరీశః **01**

యా సృష్టి: స్రష్టుః = బ్రహ్మదేవుడి, ఆద్యా = మొమ్మొదటి, సృష్టిః = సృష్టి, యా = ఏదో (జలం); విధిహుతమ్ = నియమపూర్వకంగా హోమం చెయ్యబడిన, హవిః = పురోడాశాన్ని, యా–వహతి = ఏది వహిస్తుందో (అగ్ని), చ = మరియు, హోత్రీ = యజమానుడు, యా = ఏదో (యజ్ఞకర్త); యే–ద్వే = ఏ రెండు, కాలమ్ = కాలాన్ని, విధత్తః = పగలూరేయిగా విభజిస్తాయో (సూర్యచంద్రులు); శ్రుతివిషయగుణా = చెవికి గ్రాహ్యమైన శబ్దమే గుణముగా కలిగి, విశ్వమ్ + వ్యాప్య = విశ్వమంతటా వ్యాపించి, స్థితా = ఉన్నది, యా = ఏదో (ఆకాశం); సర్వభూత = సకల చరాచరాలకూ, ప్రకృతిః ఇతి = జన్మస్థానమని (ఉపాదానకారణమని), యామ్ + ఆహుః = దేనిని చెబుతారో (భూమి); యయా = దేనితో, ప్రాణినః = జంతువులు, ప్రాణవంతః = ప్రాణవంతాలవుతున్నాయో (గాలి); తాభిః = ఆ, ప్రత్యక్షాభిః = ఇంద్రియగోచరాలైన, అష్టాభిః తనుభిః = ఎనిమిది తనువులతోనూ, ప్రపన్నః = కూడుకొన్నవాడైన (ప్రసన్నః = ప్రసన్నుడైన) – ఈశః = శివుడు, వః = మిమ్ము, అవతు = కాపాడుగాక!

తాత్పర్యం: శివుడికి అష్టమూర్తి అని పేరు. పంచభూతాలూ యజమానుడూ సూర్యచంద్రులూ – వెరసి ఈ ఎనిమిదీ మన ఇంద్రియాలకు గోచరించే శివుడి తనువులని వేదవాక్కు. అటువంటి ప్రత్యక్షతనువులు ఎనిమిదింటితోనూ కూడిన శివుడు మిమ్ము రక్షించుగాక అని సభ్యులకు ఆశీస్సు (తను శబ్దం స్త్రీ లింగం. కనుక అంతటా యా' అన్నాడు.)

విశేషాలు: నాటక ప్రదర్శనకు ఆరంభంలో తెరవెనక నిలబడి మొదటి సూత్రధారుడు గానం చేసే శ్లోకాన్ని నాందీ శ్లోకం అంటారు. శ్రోతల్ని ఆకర్షించి ఆనందింపజేస్తుందని దీనికి ఆ పేరు. ఇది వాగ్రూపనాంది. ఆశీస్సుగాగానీ దేవతావందనంగాగానీ నాటక వస్తునిర్దేశరూపంగాగానీ ఉండవచ్చు. ఇందులో ఎనిమిదిగానీ పన్నెండుగానీ

(నాంద్యంతే ప్రవిశతి సూత్రధారః)

సూత్రధారః : (నేపథ్యాభిముఖ మవలోక్య) ఆర్యే! యది నైపథ్య విధానమవసితం? తర్హీతస్తావదాగమ్యతామ్.

నటీ : (ప్రవిశ్య) అయ్య ఇఅమ్హి. (ఆర్య! ఇయమస్మి).

పద్దెనిమిదిగానీ ఇరవైరెండుగానీ పదాలుండాలని ఒక నియమం. పదమంటే పాదమని కొందరూ వాక్యమని కొందరూ భాష్యం చెప్పారు. కాబట్టి దీన్ని ఎనిమిది వాక్యాల నాందిగా భావించాలి. ఇందులో కథా సూచన కూడా ఉండాలన్నారు. ఈశః అంటే ప్రభువు దుష్యంతుడు లేదా భరతుడు. బ్రహ్మదేవుడి తొలి సృష్టి అంటే సౌందర్యరాశి – శకుంతల. దూర్వాసుడిచ్చిన శాపాన్నీ దాని అవధికాలాన్నీ ఎరిగినవాళ్ళు (యే–ద్వే) అనసూయా ప్రియంవదలు. విశ్వం వ్యాప్య – దుష్యంతుడి కీర్తిప్రతాపాలు. విధిహుతమ్ = శకుంతలా గర్భధారణ. ఇలా ఎన్నింటినో చెప్పారు వ్యాఖ్యాతలు. సర్వబీజ ప్రకృతిః – అని పాఠాంతరం. సర్వేషాం బీజానాం ప్రకృతిర్యోనిరిత్యాహుః. ప్రకృతిస్సహజే యోనావమాత్యే పరమాత్మని ఇతి విశ్వః (రాఘవభట్ట వ్యాఖ్య). ఇది స్రగ్ధరావృత్తం. మ్రభ్నైర్యానాం త్రయేణ త్రిమునియతియుతా స్రగ్ధరా కీర్తితేయం. మ–ర–భ–న–య–య–య. ఏడేసి అక్షరాలకు ఒకటిగా పాదానికి మూడు యతులు.

(నాంద్యంతే = నాంది ముగిశాక, సూత్రధారః = రెండవ సూత్రధారుడు, ప్రవిశతి = ప్రవేశించి)

ఆర్యేయది: (నేపథ్య+అభిముఖమ్ = వెనుక తెరవైపు, అవలోక్య = చూసి) ఆర్యే = ఆర్యురాలా! నైపథ్యవిధానమ్ = నైపథ్య నిర్వహణము, యది+అవసితమ్ = ముగిసినదా? తర్హి = అయినచో, ఇతః+తావత్ = ఇటువైపు, ఆగమ్యతామ్ = రమ్ము.

విశేషాలు: ఆర్య అనేది నటీసూత్రధారులు పరస్పరం చేసుకునే సంబోధన. విప్రామాత్యాగ్రజాస్త్వార్యా నటీసూత్రకృతౌ మిథః. నైపథ్యం నాలుగు విధాలు. పుస్త–భూషా–అంగరచనా–సంజీవాలు. పుస్తం ప్రదర్శితం నాట్యే విమానాద్రివనాదికం, కుండలాది విభూషా, అంగరచనాత్వనులేపనం, సంజీవః పశుపక్ష్యాదిప్రాణినాం రూపధారణమ్.

(ప్రవిశ్య = నటి ప్రవేశించి)

అయ్యఇఅమ్హి : ఆర్య = ఆర్యుడా! ఇయమ్+అస్మి = ఇదిగో వచ్చితిని.

గ్రీవాభంగాభిరామం ముహురనుపతతి స్యందనే దత్త దృష్టిః
పశ్చార్ధేన ప్రవిష్టః శరపతనభియా భూయసా పూర్వకాయమ్
దర్భైర్ధావలీఢైః శ్రమ వివృతముఖభ్రంశిభిః కీర్ణవర్త్మా
పశ్యోదగ్రప్లుతత్వాద్ వియతి బహుతరం స్తోకముర్వ్యాం ప్రయాతి. 07

తదేష కథమనుపతత ఏవ ప్రయత్నప్రేక్షణీయస్సంవృత్తః?

గ్రీవాభంగ: అనుపతతి = వెంబడిస్తున్న, స్యందనే = రథమునందు, గ్రీవా-భంగ+అభిరామమ్ = మెడ త్రిప్పిన ఒయ్యారం ఉట్టిపడేలా, ముహుః = మాటిమాటికీ, దత్త దృష్టిః = చూపు నిలుపుతున్నదై (బద్ధ దృష్టిః - పాఠాంతరం); శర-పతన-భియా = బాణం వచ్చిపడుతుందేమో అన్న భయంవల్ల, పశ్చార్ధేన = శరీరపు వెనుకభాగంతో, భూయసా = అత్యధికంగా, పూర్వకాయమ్ = శరీరపు ముందరిభాగం, ప్రవిష్టః = ప్రవేశించినదై; అర్ధ + అవలీఢైః = సగం సగం నమలబడ్డవై, శ్రమ = అలసటతో, వివృత = తెరుచుకున్న, ముఖ = నోటినుంచి, భ్రంశిభిః = జారుతున్నవైన, దర్భైః = గరికలతో, కీర్ణవర్త్మా = వెదజల్లబడ్డదారి కల్గినదై; ఉదగ్రప్లుతత్వాత్ = పెద్ద పెద్ద దుముకుళ్లవల్ల, వియతి = ఆకాశంలో, బహుతరమ్ = ఎక్కువ సేపూ, ఉర్వ్యామ్ = నేలమీద, స్తోకమ్ = తక్కువసేపూ, ప్రయాతి = ప్రయాణిస్తోంది. పశ్య = చూడు.

తాత్పర్యం: ఈ లేడి-తనను వెంబడించి వస్తున్న మన రథంవైపు ఒయ్యారంగా మెడ తిప్పి మాటిమాటికీ చూస్తోంది. బాణం వచ్చిపడుతుందేమోనన్న భయంతో శరీరం వెనుకభాగాన్ని ముందుభాగంలోకి చొప్పిస్తోంది. అలసటతో తెరుచుకున్న నోటినుంచి సగం సగం నమిలిన దర్భలు జారి దారి పొడవునా పడుతున్నాయి. పెద్ద పెద్ద దుముకుళ్లతో ఇది ఆకాశంలో ఎక్కువ - నేలమీద తక్కువ ప్రయాణిస్తోంది. చూశావా?!

తదేషః: కథమ్ = ఎట్టూ! తత్ + ఏషః = ఆ ఈ లేడి, అనుపతతః ఏవ = ఇంతగా వెంబడిస్తున్న నాకే, ప్రయత్న ప్రేక్షణీయః + సంవృత్తః = వెదకి వెదకి చూడదగ్గది అయ్యిందే?

ఉద్ఘాతినీ: ఆయుష్మన్ = ఆయుష్మంతుడా! ఉద్ఘాతినీ-భూమిః + ఇతి = నేల ఎగుడుదిగుళ్లుగా ఉన్నదని, మయా = నాచేత, రశ్మి-సంయమనాత్ = పగ్గాలు

సూతః : **కథమివ?**

రాజా : **కిం న పశ్యతి భవాన్? ఇహ హి –**
నీవారాః శుకగర్భకోటరముఖభ్రష్టాస్తరూణామథః
ప్రస్నిగ్ధాః క్వచిదింగుదీఫలభిదస్సూచ్యంత ఏవోపలాః
విశ్వాసోపగమాదభిన్నగతయః శబ్దం సహంతే మృగాః
తోయాధారపథాశ్చ వల్కలశిఖా నిష్యందరేఖాంకితాః **13**

కథమివ: కథమివ = ఎలా? ఎలా?

కిం న: భవాన్ = నువ్వు, న–పశ్యతి–కిమ్ = చూడటం లేదా? ఇహ+హి = ఇక్కడ ఇవిగో–

నీవారాః: శుకగర్భ = చిలుకలు గర్భభాగంలో ఉన్న, కోటర = తొ్ర్రల, ముఖ = అగ్రభాగాలనుంచి, భ్రష్టాః = జారిపడినవై, నీవారాః = నివ్వరిధాన్యపు గింజలు, క్వచిత్ = అక్కడక్కడా, తరూణామ్+అథః = చెట్ల కింద ఇవిగో, సూచ్యంతే+ఏవ = ఇది ముని వాటిక అని సూచిస్తూనే ఉన్నాయి. క్వచిత్ = అక్కడక్కడా, ఇంగుదీఫల–భిదః = గారకాయలను పగలగొట్టడం వల్ల, ప్రస్నిగ్ధాః = బాగా నునుపుదేరిన, ఉపలాః = రాళ్లు, సూచ్యంతే+ఏవ = ఇది మున్యాశ్రమమని సూచిస్తూనే ఉన్నాయి. విశ్వాస+ఉపగమాత్ = నమ్మకం కల్గి ఉండటంవల్ల, అభిన్నగతయః = మారని నడకకలవై, మృగాః = లేళ్లు, శబ్దమ్ = రథం చప్పుడును, సహంతే = సహిస్తున్నాయి. తోయాధార పథాః+చ = జలాశయాల (రాకపోకలు సాగించే) దారులు, వల్కలశిఖా = నారచీరల కొసలనుంచి, నిష్యంద = జారే నీటిధారల, రేఖా+అంకితాః = జాడలతో అమరినవై, సూచ్యంతే+ఏవ = ఇది మున్యాశ్రమమని సూచిస్తూనే ఉన్నాయి.

తాత్పర్యం: అక్కడక్కడా చెట్లకింద నీవారధాన్యపు గింజలు కనిపిస్తున్నాయి. ఆ చెట్ల తొ్ర్రలలో ఉన్న చిలుకల నోళ్లనుంచి జారిపడ్డ గింజలు అవ్వి. నివ్వరిబియ్యంతో అన్నం వండుకు తినే మునులు నివసించే ప్రాంతం ఇది అని ఇవి సూచిస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా కొన్ని శిలలు బాగా నునుపుదేరి (నూనె రాసినట్టు) నిగనిగలాడుతున్నాయి. గారకాయలను పగిల్చి గింజలను పొడికొట్టిన రాళ్లు ఇవ్వి. ఆ పొడితో స్నానాలు చేసే మునులు నివసించే ప్రాంతమిది అని ఇవి సూచిస్తూనే ఉన్నాయి. ఇక్కడి లేళ్లు మన రథం చప్పుడు సహించి ఊరుకున్నాయి. బెదరలేదు. చెదరలేదు. వాటి నడకలో మార్పు

(పరిక్రామతి)

ప్రియం : హలా సఉందలే! ఏత్థ ఏవ్వ దావ ముహత్తఅం జిట్ఠ!!

(హలా! శకుంతలే! అత్రైవ తావన్ముహూర్తం తిష్ఠ.)

శకుం : కిం ణిమిత్తం? (కిం నిమిత్తమ్).

ప్రియం : జావ తుఏ ఉవగదాఏ లదాసనాహో విఅ అఅం కేసరరుక్ఖఓ పడిభాది (యావత్త్వయోపగతయా లతాసనాథ ఇవాయం కేసర వృక్షకః ప్రతిభాతి).

శకుం : అదోఖు పిఅంవదా సి తుమం. (అతఃఖలు ప్రియంవదాసి త్వమ్)

రాజా : ప్రియమపి తథ్యమాహ శకుంతలాం ప్రియంవదా, అస్యాఃఖలు–

అధరః కిసలయరాగః కోమలవిటపానుకారిణౌ బాహూ
కుసుమమివ లోభనీయం యౌవనమంగేషు సంనద్ధమ్. 18

(పరిక్రామతి = అటువైపు నడుస్తుంది)

ఏత్థ: హలా! శకుంతలే! = ఓయీ శకుంతలా! అత్ర+ఏవ = ఇక్కడ ఈ యువతరువు చెంగటనే, ముహూర్తం = కొంచెంసేపు, తిష్ఠ–తావత్ = నిలబడుదూ!!

కింణిమిత్తం: కిమ్–నిమిత్తమ్ = ఎందుకో?!

జావతుఏ: త్వయా–ఉపగతయా = నువ్వు చెంగట నిలవడంతో, అయమ్ = ఈ, కేసరవృక్షకః = పొగడ యువతరువు, లతాసనాథః + ఇవ = పూల తీగతో కూడినదిలాగా, ప్రతిభాతి–యావత్ = భాసిస్తుంది సుమా!

అదోఖు: అతః+ఖలు = ఇందుకే కదా, త్వమ్ = నువ్వు, ప్రియంవదా + అసి = ప్రియంవదవయ్యావు!

ప్రియమపి: ప్రియమ్+అపి = ఇచ్చకమే అయినా, శకుంతలామ్ = శకుంతలనుద్దేశించి, ప్రియంవదా = ప్రియంవద, తథ్యమ్+ఆహ = నిజం పలికింది! అస్యాః+ఖలు = ఈమెకు

అధరః: అధరః = ఈమె పెదవి, కిసలయరాగః = చిగురాకులాగా ఎర్రనిది. బాహూ = చేతులు, కోమల–విటప+అనుకారిణౌ = లేత కొమ్మలను సరిపోలుతున్నాయి. కుసుమమ్+ఇవ = పువ్వులాగా, లోభనీయమ్ = సమ్మోహపరిచే, యౌవనమ్ = జవ్వనం, అంగేషు = సర్వావయవాలలోనూ, సంనద్ధమ్ = సంసిద్ధం.

ప్రియం : తేణ హి ఇమస్సిం పచ్ఛాఅసీఅలాఏ సత్తవణ్ణవేదిఆఏ ముహుత్తఅం ఉవవిసిఅ పరిస్సమవిణోదం కరేదు అజ్జో.

(తేన హి అస్యాం ప్రచ్ఛాయశీతలాయాం సప్తపర్ణవేదికాయాం ముహూర్తముపవిశ్య పరిశ్రమవినోదం కరోత్వార్యః).

రాజా : నూనం యూయమప్యనేన కర్మణా పరిశ్రాంతాః.

అన : హలా! సఉందలే! ఉఇదం ణో పజ్జువాసణం అదిహీణం, ఏత్థ ఉవవిశంహ. (హలా! శకుంతలే! ఉచితో నః పర్యుపాసనమతిథీనామ్. అత్రోపవిశామః).

(సర్వే ఉపవిశంతి)

శకుం : (ఆత్మగతమ్) కింణు ఖు ఇమం పేక్ఖిఅ తవోవణవిరోహిణో విఆరస్స గమణీఅంహి సంవుత్తా? (కిం ను ఖల్విమం ప్రేక్ష్య తపోవన విరోధినో వికారస్య గమనీయాస్మి సంవృత్తా?)

తేణహి: తేన–హి = అయితే, అస్యామ్ = ఈ, ప్రచ్ఛాయశీతలాయామ్ = దట్టమైన నీడతో చల్లగా ఉన్న, సప్తపర్ణవేదికాయామ్ = ఏడాకుల అరటిచెట్టు అరుగుమీద, ముహూర్తమ్ = కాసేపు, ఉపవిశ్య = కూర్చొని, ఆర్యః = సజ్జనుడు (నువ్వు), పరిశ్రమ–వినోదమ్ = అలసట తొలగించుకోవడం, కరోతు = చేయునుగాక. అలసట తీర్చుకోమనడం.

నూనమ్: యూయమ్+అపి = మీరుకూడా, అనేన–కర్మణా = మొక్కలకు నీళ్లుపోసే ఈ పనితో, నూనమ్ = కచ్చితంగా, పరిశ్రాంతాః = అలిసిపోయారు.

ఉఇదం: ఓయీ! శకుంతలా! అతిథీనామ్ = అతిథులను, పరి+ఉపాసనమ్ = అర్చించడం, నః = మనకు, ఉచితః = సముచితం. అత్ర = ఇక్కడ, ఉపవిశామః = కూర్చుందాం.

(సర్వే = అందరూ, ఉపవిశంతి = కూర్చుంటారు).

కింణు ఖు: (ఆత్మగతమ్ = తనలో) కిమ్+ను+ఖలు = ఇదేమిటబ్బా! ఇమమ్ = ఈతడిని, ప్రేక్ష్య = చూసి, తపోవనవిరోధినః = తపోవనానికి తగనిదైన, వికారస్య = మనోవికారానికి, గమనీయా+సంవృత్తా+అస్మి = లక్ష్యభూతురాలినయ్యాను? తపోవననియమాలకు విరుద్ధమైన మనోవికారం పొందాను, ఇదేమిటబ్బా!? – అనడం.

రాజా : ఏతత్ పృచ్ఛామి –

వైఖానసం కిమనయా వ్రతమాప్రదానాత్
వ్యాపారరోధి మదనస్య నిషేవితవ్యమ్
అత్యంతమేవ మదిరేక్షణవల్లభాఽఽభి
రాహో నివత్స్యతి సమం హరిణాంగనాభిః 23

ప్రియం : అజ్జ! ధమ్మచరణే వి పరవసో అఅం జణో. గురుణో ఉణ సే అణురూవ వరప్పదాణే సంకల్పో. (ఆర్య! ధర్మాచరణేఽపి పరవశోఽయం జనః. గురోః పునరస్యా అనురూపవరప్రదానే సంకల్పః).

అనియంత్రణ+అనుయోగః = అపరిమితంగా ప్రశ్నలు అడగదగ్గది సుమా! ఏ నియంత్రణా లేకుండా ప్రశ్నలు అడగనూ వచ్చు మానుంచి మీ సందేహాలు తీర్చుకోనూ వచ్చునని.

వైఖానసమ్: ఏతత్+పృచ్ఛామి = అయితే ఇదిగో అడుగుతున్నాను. మదనస్య–వ్యాపారరోధి = మన్మథభావాదులకు అడ్డుకట్ట వంటిదైన, వైఖానసమ్+ వ్రతమ్ = (ఈమె అవలంబించిన ఇప్పటి) ఈ వైఖానసదీక్ష, ఆప్రదానాత్ = ఒక అయ్య చేతిలో పెట్టేంతవరకే (కన్యాదాన పర్యంతమే), అనయా = ఈమెచేత, నిషేవితవ్యమ్–కిమ్ = అనుష్ఠింపబడవలసినదా? ఆహో = లేక, మదిర+ఈక్షణవల్లభా = కాటుకపిట్టల వంటి కన్నులతో స్పృహణీయురాలైన ఈమె, ఆభిః = ఇవిగో ఈ, హరిణాంగనాభిః = ఆడులేడులతో, సమమ్ = సమానంగా, అత్యంతమ్ + ఏవ = జీవితాంతమూ, నివత్స్యతి (కిమ్) = (ఇలా తపోవనాలలో) నివసిస్తుందా?

తాత్పర్యం: మన్మథ భావాలకు చుక్కెదురు ఈ వైఖానసతపోదీక్ష. మరి ఈ వ్రతాన్ని ఈవిడ ఇలా చేపట్టడం – అనుష్ఠించడం – పెళ్ళి అయ్యేంతవరకేనా? లేక (మీలాగా) జీవితాంతమూనా? ఈమె ఇక శాశ్వతంగా ఇలాంటి తపోవనాలలో ఇలాంటి హరిణాంగనలతో జీవితం ఇలాగే గడిపేస్తుందా? (సదృశేక్షణవల్లభా – పాఠాంతరం. మదిరః = ఖంజనః).

ధమ్మచరణే: ఆర్య = మాన్యుడా! ధర్మ+ఆచరణే+అపి = (సన్యాసధర్మమా? సంసారధర్మమా?) ఏ ధర్మాన్ని ఆచరించాలనే విషయంలో సైతం, అయమ్+జనః = ఈ ప్రజ (మేమంతా), పరవశః = గురువుగారి అధీనమే (అస్వతంత్రులం అనడం). గురోః + పునః = గురువు కణ్వుడికిమాత్రం, అస్యాః = ఈమెకు సంబంధించి, అనురూప

(సర్వాః కర్ణం దత్త్వా కించిదివ సంభ్రాంతాః)

రాజా : (ఆత్మగతమ్) అహోధిక్! సైనికాః అస్మ దన్వేషిణస్తపోవనమ్ ఉపరుంధంతి. భవతు; ప్రతిగమిష్యామస్తావత్.

సఖ్యౌ : అజ్జ! ఇమిణా ఆరణ్ణఅ వుత్తాంతేణ పజ్జాఉలంహ. అణుజాణీహి ణో ఉడఅగమణస్స. (ఆర్య! అనే నారణ్యక వృత్తాంతేన పర్యాకులాః స్మ. అనుజానీహి నః ఉటజగమనాయ.)

గుంపు, ఆసంగ = బాగా చుట్టుకోవడంవల్ల, సంజాత–పాశః = ఏర్పడిన కట్టుత్రాళ్లు కలదీ; నః = మన, తపసః = తపస్సుకు (ఏకాంతానికి), మూర్తః = రూపుగొన్న, విఘ్నః + ఇవ = అంతరాయం వంటిదీ; భిన్న = చెదరగొట్టబడ్డ, సారంగయూథః = లేళ్ల గుంపు కలదీ; స్యందన+ఆలోక = రాజుగారి రథాన్ని చూడటంవల్ల, భీతః = భయపడినదీ అయిన, గజః = అడవి ఏనుగు, ధర్మారణ్యమ్ =ధర్మారణ్యమనబడే మన తపోవనాన్ని, ప్రవిశతి = ప్రవేశిస్తోంది.

తాత్పర్యం: రాజుగారి రథాన్ని చూసి బెదిరిపోయిన ఒక అడవి యేనుగు మన ధర్మారణ్యం ప్రవేశిస్తోంది. అది – ఎట్ట యెదుటి మహావృక్షం పెనుమ్రానును ఢీకొట్టింది. ఆ దెబ్బకు దాని దంతం ఒకటి విరిగింది. అది – కాళ్లతో లాక్కున్న తీగలే దట్టంగా దిట్టంగా చుట్టుకొని దాని పాలిటి కట్టు గొలుసులయ్యాయి. అది – మన తపస్సుకు మూర్తీభవించిన విఘ్నంలాగా ఉంది. దాన్ని చూసి లేళ్లు చెల్లా చెదురైపోతున్నాయి. ఆశ్రమవాసులారా! మన పెంపుడు జంతువులను రక్షించుకోండి! అందరూ గుమికూడి కాపాడుకోండి!!

(సర్వాః = శకుంతలానసూయాప్రియంవదలందరూ, కర్ణమ్+దత్త్వా = ఆలకించి, కించిత్ + ఇవ = కొద్దిగా, సంభ్రాంతాః = కలవరపడతారు).

అహోధిక్: (ఆత్మగతమ్ = తనలో) అహో– ధిక్ = ఛా! ఛా! అస్మత్+అన్వేషిణః = మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చిన, సైనికాః = భటులు (పౌరాః – అని పాఠాంతరం), తపోవనమ్ = ఈ ఆశ్రమాన్ని, ఉపరుంధంతి = ఆక్రమిస్తున్నారు. భవతు = కానిమ్ము. ప్రతిగమిష్యామః+తావత్ = ఎదురు వెళ్ళెదముగాక!

ఇమిణా: ఆర్య = మాన్యుడా! అనేన = ఈ, ఆరణ్యక–వృత్తాంతేన = అడవియేనుగుకథతో, పర్యాకులాః + స్మ = మేము బాగా కలత చెందాం. ఉటజ–గమనాయ = పర్ణశాలకు వెళ్ళడానికి, నః = మమ్మల్ని, అనుజానీహి = అనుమతించు.

ద్వితీయోఽంకః

(తతః ప్రవిశతి విషణ్ణో విదూషకః)

విదూషకః: **(నిశ్వస్య) భో కట్ఠం. ఏదస్స మిఅఆసీలస్స రణ్ణో వఅస్స భావేణ ణివ్విణ్ణోంహి. అఅంమఓ అఅం వరాహో అఅం సద్దూలోత్తి మజ్ఝణ్ణోవి గింహవిరల పాఅవచ్ఛా ఆసు వణరాఈసు ఆహిండీ అది అడవీదో అడవీ. పత్తసంకరకసాఆఈ కడుఆఇం గిరణఈ జలాఇం పోఅంతి అణిఅదవేలం సుల్లమంసభూఇట్ఠో ఆహారో అణ్హీ అది. తురగాణు ధావణక్ఖండిత సంధిణో రత్తిమ్మివి ణికామం సఇద్వవం ణత్థి. తదో మహంతే ఏవ్వ పచ్చూసే దాసీఏ పుత్తేహిం సఉణిలుద్ధ ఏహిం వణగ్గహణకోలాహలేణ పడిబోధిదోంహి. ఏత్తఏణ దాణింవి పీడా ణ ణిక్కమది. తదో గండస్స ఉవరి పిడఓ సంవుత్తో. హిఓ కిల అంహేసు ఓహీణేసు తత్తహోదో మాఆణుసారేణ అస్సమపదం పవిట్ఠస్స తావసకణ్ణాఆ సఉందలా మమ అఘణ్ణదాఏ దంసిదా. సంపదంణఅర**

(తతః = అంతట, విషణ్ణః = విచారగ్రస్తుడైన, విదూషకః = విదూషకుడు, ప్రవిశతి = ప్రవేశిస్తాడు)

భో కట్ఠం: (నిశ్వస్య = నిట్టూర్చి) భోః + కష్టమ్ = ఎంత కష్టం! ఎంత కష్టం!! ఏతస్య = ఈ, మృగయాశీలస్య = వేట పిచ్చిగలవాడైన, రాజ్ఞః = దుష్యంత మహారాజుకి, వయస్యభావేన = మిత్రుణ్ని కావడంచేత, నిర్విణ్ణః + అస్మి = ఇలా దుఃఖితుణ్ని అవుతున్నాను –ఇలా కష్టాలు అనుభవిస్తున్నానని. అయమ్ = ఇదిగో, మృగః = లేడి, అయమ్+వరాహః = ఇదిగో అడవిపంది, అయమ్+శార్దూలః = అదిగో పులి, ఇతి = అంటూ, మధ్యాహ్నే+అపి = మిట్టమధ్యాహ్నంవేళ సయితం, గ్రీష్మ = గ్రీష్మర్తువు కారణంగా, విరళ = పలచబారిన, పాదప = చెట్ల, ఛాయాసు = నీడలు కలవైన, వన–రాజీషు = అరణ్య సమూహాలలో, అటవీతః + అటవీ = ఒక అడవి నుంచి మరొక అడవి, ఆహిండ్యతే = తిరుగాడబడుతోంది. తిరుగుతున్నామని. పత్ర = రకరకాల చెట్ల ఆకులు, సంకర = రాలిపడి కలగలిసి, కషాయాణి = సారం దిగి కషాయాలుగా మారినవై, కటూని = వగరెక్కిన, గిరినదీ–జలాని = సెలయేళ్ల జలాలు, పీయంతే = తాగబడుతున్నాయి. వగరునీళ్లు తాగుతున్నామని, శూల్యమాంసభూయిష్ఠః = ఇనుప

మేదశ్ఛేదకృశోదరం లఘు భవత్యుత్థానయోగ్యం వపుః
సత్త్వానామపి లక్ష్యతే వికృతిమచ్చిత్తం భయక్రోధయోః
ఉత్కర్షః స చ ధన్వినాం యదిషవః సిధ్యంతి లక్ష్యే చలే
మిథ్యైవ వ్యసనం వదంతి మృగయా మీదృగ్వినోదః కుతః? 05

విదూ : అవేహి రే ఉచ్ఛా హ హేతుణ! అత్తభవం పకిదిం ఆపణ్ణో. తుమం దావ అడవీదో అడవీం ఆహిండంతో ణరణాసికాలోలువస్స జిణ్ణ రిచ్ఛస్స కస్స వి ముహే పడిస్ససి. (అవేహి రే ఉత్సాహహేతుక! అత్రభవాన్ ప్రకృతిమాపన్నః. త్వం తావదటవీతోఽటవీమాహిండమానో నర నాసికాలోలుపస్య జీర్ణ ఋక్షస్య కస్యాపి ముఖే పతిష్యసి).

బాలిశాః – అమరః). నను = నిజానికి, అత్ర = వేట మంచిది అనే విషయంలో, ప్రభుః + ఏవ = మహారాజే, నిదర్శనమ్ = దృష్టాంతం.

మేదశ్ఛేద: మేదస్+ఛేద = కొవ్వు కరగడంతో, కృశ+ఉదరమ్ = సన్నబడ్డ నడిమిభాగం కలదై, వపుః = శరీరం, ఉత్థానయోగ్యమ్ = చటుక్కున లేవడానికి వీలైనదిగా, లఘు + భవతి = తేలిక పడుతుంది. (శరీరం ఏ ప్రయత్నానికైనా యోగ్యమవుతుందని. ఉద్యోగే చ తథోత్థానమితి ధరణిః). భయక్రోధయోః = భయమూ క్రోధమూ కలగడం వల్ల, వికృతిమత్ = వికారం పొందినదైన, సత్త్వానామ్+చిత్తమ్+అపి = జంతువుల అంతరంగంసైతం, లక్ష్యతే = ఎరుగనవుతుంది – ఎరుకపడుతుంది. చలే = కదులుతున్న, లక్ష్యే = గురియందు, ఇషవః = తమ బాణాలు, సిధ్యంతి– యది = సఫలీకృతాలయితే, సః = అది, ధన్వినామ్ = విలుకాండ్రకు, ఉత్కర్షః+చ = విజయోత్సవం! మృగయామ్ = వేటను, వ్యసనమ్ = చెడు అలవాటు అని, వదంతి = చెబుతున్నారు, తత్ = అది, మిథ్యా+ఏవ = అసత్యమే. ఈదృక్ + వినోదః = ఇలాంటి మరో వినోదం, కుతః = ఎక్కడిది?

తాత్పర్యం: వేటను ఒక వ్యసనంగా చెప్పడం. కేవలం మిథ్య. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో! కొవ్వు కరిగి బొజ్జ తరిగి శరీరం తేలిక పడుతుంది. చటుక్కున లేవడానికీ పోవడానికీ వీలవుతుంది. భయమూ క్రోధమూ ఆవేశించినప్పుడు జంతువులలో వచ్చే శారీరకమైన మార్పులు ఏమిటి? వాటి ఆవిష్కార పద్ధతులేమిటి? ఇత్యాదులన్నీ చూడవచ్చు, తెలుసుకోవచ్చు. అటూ ఇటూ పరుగులు తీసే జంతువులు

అఖండం పుణ్యానాం ఫలమివ చ తద్రూపమనఘం
న జానే భోక్తారం కమిహ సముపస్థాస్యతి విధిః **10**

విదూ : తేణ హి లహు పరిత్తాఅదు ణంభవం. మా కస్స వి తవస్సిణో ఇంగుదీ తేల్లమిస్స చిక్కణ సీస్సస్స హత్థే పడిస్సది. (తేన హి లఘుపరిత్రాయతామేనాం భవాన్. మా కస్యాపి తపస్వినః ఇంగుదీతైలమిశ్రచిక్కణశీర్షస్య హస్తే పతిష్యతి).

రాజా : పరవతీ ఖలు తత్రభవతీ. న చ సన్నిహితోఽత్ర గురుజనః

చెయ్యబడని) రత్నమ్ = రత్నం. అనాస్వాదితరసమ్ = (తుమ్మెదలతో) రుచిచూడబడని, నవమ్–మధు = క్రొత్త పూదేనె. చ = ఇంకా, తత్ + రూపమ్ = ఆమె ఆకృతి, అఖండమ్ = అపరిమితమైన – పరిపూర్ణమైన, పుణ్యానామ్–ఫలమ్ + ఇవ = పుణ్యాల ఫలమన్నట్టుగా, అనఘమ్ = పరమపావనం. పుణ్యాల పరిపూర్ణ (అఖండ) ఫలమనిగానీ. (మధు మద్యే పుష్పరసే క్షౌద్రేఽపి. అమలమ్ = మనోజ్ఞం అని పాఠాంతరం) ఇహ = ఇంతటి సుందర రూపం విషయంలో, భోక్తారమ్ = అనుభవకర్తగా, కమ్ = ఎవడిని, విధిః = సృష్టికర్త, సముపస్థాస్యతి = ఏర్పరుస్తాడో, న–జానే = ఎరుగను.

తాత్పర్యం: చెలికాడా! ఈమె రూపం – వాసన చూడని పువ్వు. గోరు సోకని చిగురు. తరుగు లేని రత్నం. మూజూడని పూదేనె. అఖండ పుణ్యఫలంలాగా పరమపావనం. ఇంతకీ ఈ రూపాన్ని అనుభవించడానికి ఆ బ్రహ్మదేవుడు ఎవడిని ఏర్పరుస్తాడో తెలియదు గదా!

తేణ హి: తేన–హి = అలాగయితే, లఘు = వెంటనే, భవాన్ = నువ్వు, ఏనామ్ = ఈ శకుంతలను, పరిత్రాయతామ్ = కాపాడు. ఇంగుదీ–తైల–మిశ్ర = ఇంగుది గింజల నూనె పులుముకోవడంతో, చిక్కణ = నునుపుదేరిన – జిడ్డుగొన్న, శీర్షస్య = శిరస్సుకలవాడైన, కస్య+అపి–తపస్వినః = ఎవడో ఒక జడదారి మునికుమారుడి, హస్తే = చేతిలో, మా–పతిష్యతి = పడకుండుగాక!

పరవతీ: తత్రభవతీ = ఆ మాన్యురాలు, పరవతీ–ఖలు = పరాధీనురాలు గదా! గురుజనః = (పెద్దలు–) కణ్వుడు, అత్ర = ఆశ్రమంలో, సన్నిహితః+న+చ = (సన్నిహితుడై) లేడుకూడా.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Abhijnana+Sakuntalam

* * *